ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.11.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం గోవా నావెల్ ఎయిర్ స్టేషన్ లోని ఐఎన్ఎస్ హన్సా వద్ద గౌవర వందనం స్వీకరించారు.
2. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానం ఈరోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.
3. జాతీయ పరిశోధన సంస్థ NIA నిర్వహిస్తున్న రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభోపన్యాసం చేస్తారు.
4. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.

------------------

**PM-OROP**

దేశానికి సేవలందించిన సైనికులకు కృతజ్ఞతలు తెలపే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ఒక ముఖ్యమైన ముందడుగు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానం ఈరోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అంకితం చేసిన మాజీ సైనికులకు, వెటర్న్సకు వారి ధైర్య సాహసాలకు ఈ పథకం ఒక నివాళి అని సోషల్ మీడియా పోస్టులో మోడీ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గత

దశాబ్ద కాలంలో లక్షలాదిమంది పెన్షనర్లు, వారి కుటుంబాలు లబ్ధి పొందాయని మోదీ అన్నారు. సాయుధ బలగల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నిబంధనకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానం నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.సైనికులకు నిష్పక్షపాతంగా సమానమైన పెన్షన్లను అందజేసేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. సాయుధ బలగాలను మరింత బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, దేశానికి సేవలందిస్తున్న వారి సంక్షేమానికి ప్రభుత్వం తోడ్పడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ నాటికి సాయుధ బలగాలకు 895 కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం వల్ల దాదాపు 25 లక్షల మంది సాయుధ బలగాల పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఈ పెన్షన్లను సవరిస్తారు. ఈ సంవత్సరం జులై నుంచి తాజాగా సవరించిన పెన్షన్లు అమల్లోకి వచ్చాయి.

**NSD**

-----------------------

**NATIONAL CANCER AWARENESS DAY**

ఈరోజు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం.2014 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 7న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించడం , క్యాన్సర్ చికిత్స పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య లక్ష్యం. కాగా క్యాన్సర్ చికిత్సలో కీలక పాత్ర పోషించే రేడియం, పోలోనియం ఆవిష్కరణల ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మేరీ క్యూరీ పుట్టినరోజు కూడా ఈరోజే.

మున్సిపల్ క్లినికులు, ప్రభుత్వ ఆసుపత్రులు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం CGHS సౌకర్యాలలో ఉచిత స్క్రీనింగ్ పరీక్షల ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 2014లో అప్పటి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్ష వర్ధన్ జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ప్రారంభించారు. క్యాన్సర్ వ్యాధి చికిత్స, ముందస్తుగా గుర్తించే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

**NSD**

--------------------

**REV. AMIT SHAH CONFERENCE**

ఉగ్రవాద వ్యతిరేక భారతదేశ నిర్మాణానికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో దేశ భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఎజెన్సీల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తుందని సోషల్ మీడియా పోస్ట్ లో అమిత్ షా పేర్కొన్నారు. జాతీయ పరిశోధన సంస్థ NIA నిర్వహిస్తున్న రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈరోజు ప్రారంభమయ్యే ఈ సదస్సు... ఏకోన్ముఖ ప్రభుత్వం సూత్రాన్ని అనుసరిస్తూ ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో పాల్గొన్న వివిధ భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయ సాధన ద్వారా సంయుక్త చర్యల దిశగా కృషి, కీలక అంశాలుగా ఏర్పాటు అవుతుంది. ఈ సదస్సులో ఉగ్రవాద వ్యతిరేకానికి చట్టపరమైన ప్రణాళికలు, ప్రాసిక్యూషన్ సవాళ్లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పాత్ర వంటి కీలక అంశాలపై సీనియర్

పోలీసు అధికారులు, కేంద్ర సంస్థల అధికారులు,లా, ఫోరెన్సిక్ టెక్నాలజీ నిపుణులు చర్చిస్తారు. కాగా అంతర్జాతీయ చట్టపరమైన సహకారం, ఉగ్రవాద కార్యకలాపాలను మట్టు పెట్టడానికి వ్యూహాల రూపకల్పన పై కూడా చర్చిస్తారు. భవిష్యత్తుకు అవసరమైన విధానాల రూపకల్పన కూడా ఈ చర్చల్లో భాగం కానుంది.

**NSD**

------------------------

**CHHATH PUJA**

పవిత్ర నదీ జలాలతో సూర్యునికి అర్ఘ్యం సమర్పించే నాలుగు రోజుల చర్ పండుగ రేపు ముగుస్తుంది. లక్షలాది మంది భక్తులు దేశంలోని అనేక నదీ తీరాలు, చెరువులు ఇతర నీటి వనరుల వద్ద సూర్యారాధన చేసే పండుగ సందర్భంగా విస్తృతమైన భద్రత ఏర్పాట్లు జరిగాయి.

చర్ పూజ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యారాధనకు సంబంధించిన అతి ప్రాచీన పండగైన చర్ పూజలో భాగంగా నదులను, చెరువులను పూజించే సంప్రదాయం ఆనవాయితీగా వస్తోందని రాష్ట్రపతి అన్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనకుందని గుర్తు చేసే ఈ పండుగ, అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపగలదన్న ఆశాభావాన్ని ముర్ము వ్యక్తం చేశారు. చర్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

---------------------------

**INDIAN RAILWAYS-CHHATH**

ప్రయాణికుల సౌకర్యార్థం 164 ప్రత్యేక రైళ్లను రేపటి నుంచి భారతీయ రైల్వే నడపనుంది. చఠ్ పూజ సందర్భంగా ప్రత్యేకంగా 476 రైళ్లను రైల్వే శాఖ నడపేందుకు రైల్వే ప్రణాళిక సిద్ధం చేసింది. గత 30 రోజుల్లో 4 వేల 521 రైళ్లలో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసినట్లు భారతీయ రైల్వే తెలిపింది. బిహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ కు దాదాపు 6 కోట్ల 85 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారన రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా ఈ నెల 4వ తేదీన ఒకే రోజులో 3 కోట్ల మంది ప్రయాణికులు రైళ్లల్లో ప్రయాణించడంతో భారతీయ రైల్వే శాఖ ఒక మైలు రాయిని సాధించింది.

**NSD**

--------------------------

**బండి సంజయ్ కుమార్**

భారత్–భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అస్సోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అస్సోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా కొద్దిసేపటి క్రితం 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్'' ప్రారంభమైంది. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. చెక్ పోస్టు ఏర్పాటుతో భారత్ కు లాజిస్టిక్ ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది. ఇరుదేశాల మధ్య

సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభంతో భారత్, భూటాన్ దేశాల బహుళ సంబంధాన్నిమరింత సన్నిహితం చేయడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలలో ప్రామాణికత ఏర్పడిందన్నారు.

**DESK**

------------------------------

**PREZ-GOA-EARLY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గోవా పర్యటనలో భాగంగా ఉదయం గోవా నావెల్ ఎయిర్ స్టేషన్ లోని ఐఎన్ఎస్ హన్సా వద్ద గౌవర వందనం స్వీకరించారు. భారత నావిక దళ సామర్థ్యాన్ని ప్రదర్శించే జలంతర్గామి విన్యాసాలను, ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ నౌక ప్రదర్శనను రాష్ట్రపతి తిలకిస్తారు.

**NSD**

----------------------

**TELANGANA JAL UTSAV**

తెలంగాణ రాష్ట్రంలో నిన్న ఆదిలాబాద్ జిల్లాలోని నార్నోడు మండలంలో జల ఉత్సవ్ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నీతి అయోగ్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానికులతో సహా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల విద్యార్థులు  పాల్గొన్నారు. జల్ ఉత్సవ్ లో భాగంగా నీటి వనరులు, నదుల సంరక్షణ ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి వనరుల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన మెరుగుపరిచేందుకు గ్రామీణ నీటి సరఫరా చీఫ్ ఇంజనీర్ బి.ఎస్ రెడ్డి ఫ్యాక్ట్ షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా

ప్రజలు అధికారులు, విద్యార్థులు నీటి సంరక్షణ పై ప్రతిజ్ఞ చేశారు. నీటి వనరుల సంరక్షణ పై అవగాహన కల్పించేందుకు అనేక సంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

**NSD**

-------------------------

**MAHARASHTRA-CAMPAIGN**

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. మహిళలకు నెలకు మూడు వేల రూపాయలు, ఉచిత బస్సు రవాణా, రైతులకు ప్రోత్సహాలు వంటి పథకాలను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. కాగా మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ రేపటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. రానున్న ఏడు రోజుల్లో దూలే, నాసిక్, అకుల, నాందేడ్, చంద్రపూర్, చిమూర్, సోలాపూర్, పూణే, చత్రపతి శివాజీ నగర్, నావి ముంబైలలో బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. కేంద్రమంత్రి, బిజెపి నాయకుడు నితిన్ గట్కరి రాష్ట్రవ్యాప్తంగా 50 బహిరంగ సభల్లో పాల్గొని తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రసంగించనున్నారు. ఉపముఖ్యమంత్రి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఈ రోజు అను శక్తి నగర్, గువండిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. మరోవైపు శివసేన పార్టీ ఈరోజు తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనుంది. శివసేన యుబిటి అధినేత ఉద్దవ్ ఠాక్రే ముఖ్యమైన పార్టీ నాయకుల సమక్షంలో ఈ మేనిఫెస్టోను విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా

రాష్ట్రంలో ఎన్నికల తేదీలను ప్రకటించినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 280 కోట్ల రూపాయల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్ ను ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంది.

**NSD**

---------------------------

**SWATI　　　　DP-I　　　　07.11.2024**

**PREZ-GOA-EARLY**

President Droupadi Murmu received a ceremonial Guard of Honour at INS Hansa, the Naval Air Station in Goa this morning. The President will witness the full spectrum of multi-domain naval operations at sea aboard the indigenous aircraft carrier INS Vikrant later in the day. It includes surface ships operations, battle actions, submarine exercises, air power demonstrations comprising take off and landings by deck-based fighter aircraft and helicopters and a flypast by naval aircraft. <><><>

**X/1140**

**SWATI : SAPNA　　　　DP-I　　　　07.11.2024**

**PM-OROP**

Prime Minister Narendra Modi has said the decision to implement One Rank One Pension (OROP) was a significant step towards addressing the long-standing demand and reaffirming the nation's gratitude to its heroes. As the scheme completed 10 years today, in a social media post, Mr Modi said, the initiative was a tribute to the courage and sacrifices of the veterans and ex-service personnel who dedicate their lives to protecting the nation. He said, over the decade, lakhs of pensioners and pensioner families have benefited from the landmark initiative. Prime Minister Modi said, beyond the numbers, OROP represents the government's commitment to the well-being of the armed forces. The Prime Minister further added that his Government will always do everything possible to strengthen the armed forces and further the welfare of those who serve the Nation and its Citizens. <><><>

**<><>ANUPAM MISHRA/MAIL/0952 HRS**

**SHULKLA DP-I**
**07.11.2024**

**OROP-10 YEARS**

The Centre's One Rank One Pension (OROP) Scheme completes ten years today. It is a transformative scheme implemented by the Government to ensure fair and equal pension payments for Ex-servicemen. The scheme ensures that veterans who retire at the same rank and with the same length of service receive equal pensions, regardless of their retirement date. The Ministry of Defence said the total financial implication for OROP scheme in the current financial year is over Four thousand 468 crore rupees. It said, over 895 crore rupees has been disbursed to Armed Forces pensioners till 30th September, this year. The Defence Ministry added that the OROP scheme is benefitting over 25 lakh Armed Forces Pensioners, including family pensioners. The Pensions are revised every five years and the latest revision is effective from July, this year.

**SUMIT/ANUPAM/0917**

**SHUKLA DP-I**
**07-11-2024**

**INDIAN RAILWAYS-CHHATH**

The Indian Railways is scheduled to run 164 special trains from tomorrow to facilitate the passengers. These passengers will return to their destination after celebrating festivals. The Railways has planned around 476 trains in the coming three days.

According to the Indian Railways, the Indian Railways has achieved the feat of transporting 65 lakh passengers on 4 thousand 521 trains in the last thirty-six days. The Railways Ministry said that over 6 crore 85 lakh passengers travelled in Indian Railways to Bihar, Eastern Uttar Pradesh and Jharkhand.

Railways also achieved a milestone of transporting over three crore passengers in a single day on the 4th of this month.

**SUMIT/BHUPENDRA/0914**

**SHUKLA MP-I 07.11.2024**

**NATIONAL CANCER AWARENESS DAY**

Today is National Cancer Awareness Day. This day has been held annually on November 7 since 2014. The day aims to raise awareness about cancer prevention, early detection, and treatment. It also marks the birth anniversary of Marie Curie, the Polish-French physicist and chemist, whose groundbreaking discoveries of radium and polonium have played a key role in cancer treatment.

On this day, people are encouraged to take advantage of free screenings at municipal clinics, government hospitals, and Central Government Health Scheme (CGHS) facilities.

National Cancer Awareness Day was established in September 2014 by the then Union Minister of Health and Family Welfare, Dr. Harsh Vardhan. The day aims to educate the public about cancer, its treatments, and the importance of early intervention in improving survival rates. <><><>

**VISHNU/NET/0811**

**SHUKLA :: HK MP-I**
**07.11.2024**

**REV. AMIT SHAH CONFERENCE**

Union Home Minister Amit Shah has said that the Modi government is committed to building a terror-free India with its policy of zero tolerance towards terrorism. In a social media post, Mr Shah said, the two-day Anti-Terror Conference, beginning in New Delhi today, will further enhance coordination among agencies to strengthen the country's security. The Home Minister will address the conference, which is being organised by National Investigation Agency (NIA). The conference has a key focus on fostering coordination among various stakeholders to tackle terrorism through a unified, 'whole of the government' approach. The conference will bring together senior police officials, central agency officers, and experts from law, forensics, and technology to discuss crucial issues such as legal frameworks for counter-terrorism, prosecution challenges, and the role of emerging
technologies. The discussions will also address international legal cooperation and strategies for dismantling terrorist networks operating across India. The meeting is also aimed at presenting substantive inputs for future policy formulation.

**ANI/CB/BHANU/PALLAVI/0631**

**SHUKLA :: HK MP-I 07.11.2024**

**TELANGANA JAL UTSAV**

In Telangana, people actively participated in the Jal Utsav held at Narnoor Mandal, (revenue block) of Adilabad district yesterday. People's representatives, officials and school children along with local people participated in the programme held under the aegis of the Niti Aayog.

People have been given greater awareness about the importance of conservation of water bodies, streams and water resources as part of Jal Utsav.

Engineer in Chief, Rural Water Supply, B.S. Reddy has distributed Fact Sheets about water resources to enhance awareness among people. People, officials and students have taken pledge to conserve water on the occasion. Several cultural programmes creating awareness about conservation of water bodies have also been held.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0709**

**SHUKLA :: HK MP-I 07.11.2024**

**MAHARASHTRA-CAMPAIGN**

Campaigning has intensified for assembly elections in Maharashtra. The Congress has announced five guarantees in the state as part of its manifesto for the Assembly polls. Congress leader Rahul Gandhi unveiled the guarantees including 3,000 per month to women, free bus travel for women and girls apart from loan waiver and incentives for farmers. More from our correspondent:

**(V/C- PRARTHNA)**

***"Prime Minister and Senior BJP leader Narendra Modi will kick-start the political campaign for the Maharashtra Assembly election tomorrow. In the coming seven days, Mr. Modi is expected to address public meetings in Dhule, Nashik, Akola, Nanded, Chandrapur, Chimur, Solapur, Pune, Chhatrapati Sambhajinagar, Navi Mumbai, and Mumbai. Union Minister and BJP leader Nitin Gadkari will address 50 public meetings in the state in the coming eight days. Deputy Chief Minister and National President of Nationalist Congress Party Ajit Pawar will be campaigning in Anushaktinagar and Govandi today. The Shiv Sena(UBT) is going to release its election manifesto today. Shiv***

***Sena(UBT) chief Uddhav Thackeray will release the manifesto in the presence of important party leaders. Meanwhile, Agencies under the Election Commission have seized Rs. 280 crores worth of cash, freebies, liquor, drugs, and precious metals in the state since the announcement of elections. PRARTHNA, AKASHVANI NEWS, MUMBAI.***

**PRARTHNA/MUMBAI/MAIL/0741**